**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.15-12-2018.**

# పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్ల నియామకాలకు పటిష్టమైన ఏర్పాట్లు

## *క్రొత్తగా ప్రవేశపెట్టిన బయోమెట్రిక్ విధానం ద్వారా అభ్యర్ధుల నిర్ధారణ*

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్ల నియామకాలు చేపట్టడం జరిగింది. ఈ నేపథ్యంలో విజయవాడ పోలీస్ కమీషనరేట్‌కు సంబంధించి మొత్తం **35 కేంద్రాల్లో సుమారు 17,126 మంది** అభ్యర్ధులకు ది.16-12-2018న ఉదయం 10 గం॥ల నుండి 1 గం॥ల వరకు మరియు మధ్యాహ్నం 2.30 గం॥ల నుండి 5.30 గం॥ల వరకు రెండు విడతలుగా ప్రాథమిక ఎంపిక వ్రాత పరీక్షలు జరుగనున్నాయి.

పరీక్షల నేపథ్యంలో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు పరీక్ష నిర్వహణ, బందోబస్తు ఏర్పాట్ల గురించి ది.15.12.2018న పోలీస్ కమీషనర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో.... పరీక్షల నిర్వహణ సందర్భంగా ఎటువంటి అవకతరకలు మరియు అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ విధించడంతో పాటు 5 రూట్‌లుగా విభజించడం జరిగింది. అలాగే పరీక్షలకు హాజరయ్యే అభ్యర్ధుల సౌకర్యార్ధం విజయవాడ రైల్వేస్టేషన్ మరియు బస్టాండు వద్ద హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయడం జరిగింది.

ముఖ్యంగా ఎటువంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా మరియు సజావుగా పరీక్షలు సాగేందుకు క్రొత్తగా ఈ సంవత్సరం బయోమెట్రిక్ ఫింగర్ ప్రింట్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. హాల్‌టికెట్‌ల తనిఖీలు పూర్తయి అభ్యర్ధులు పరీక్షా హాల్‌లోకి ప్రవేశించిన అనంతరం అభ్యర్ధులను బయోమెట్రిక్ విధానం ద్వారా నిర్ధారించడం జరుగుతుంది. ట్యాబ్ మరియు డివైస్ ద్వారా అభ్యర్ధుల నుండి ఫింగర్ ప్రింట్‌లు సేకరించేందుకు 200 మంది అభ్యర్ధులకు ఒక బయోమెట్రిక్ ఇన్విజిలేటర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. కాబట్టి పైన పేర్కొన్న విషయాలను అభ్యర్ధులు గమనించి పరీక్షా సమయానికి ముందుగా నిర్ధేశించిన పరీక్షా కేంద్రానికి చేరుకునే విధంగా ప్లాన్ చేసుకోవాలి.

సమావేశంలో విజయవాడ క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, లా & ఆర్డర్ డిసిపి శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్, ట్రాఫిక్ ఏడిసిపిలు శ్రీ నాగరాజు, శ్రీ బాల వెంకటేశ్వర రావు, శ్రీ ఈశ్వర రావు, ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్లు మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

-- xx --